# శ్రీ ఆదిశంకరాచార్యులవారి

# వివేకచూడామణి - 6



: వ్యాఖ్యాత :


**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**

# పూజ్య గురుదేవులు



జ్ఞానప్రపూర్ణ

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)**

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట

Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం.......................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'.............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .......150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ........................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ............................... 100/-
11. కేనోపనిషత్తు .......................................100/-
12. కైవల్యోపనిషత్తు .................................. 150/-
13. కఠోపనిషత్తు ..................................... 350/-
14. ముండకోపనిషత్తు ................................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ............................. 200/-
16. ముక్తికోపనిషత్తు .................................. 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 ............................ 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 ............................ 300/-
19. గీతమాలిక .........................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) ............. 2000/-

**మొత్తం 44 గ్రంథములు (postal charges) తో కలిపి – 6,950/-**

**మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR** **us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

**మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.**

**అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయిండి :**

**http://www.srichalapathirao.com/catalog**

# వివేకచూడామణి - 6

## V. సత్యంలో అనేకత్వం లేదు (ఆత్మ అద్వయం)

**శ్లో|| స్వాత్మన్యారోపితా శేషాభాసవస్తు నిరాసతః |**

**స్వయమేవ పరం బ్రహ్మ పూర్ణమద్వయ మక్రియం || 398**

**ప్రతి:-** స్వాత్మని ఆరోపిత=ఆత్మపై ఆరోపించబడిన; అశేష ఆభాసవస్తు =కల్పితవస్తువులన్నింటినీ; నిరాసతః=తొలగించి చూస్తే; పూర్ణం అద్వయం=పరిపూర్ణమైన రెండవదేదీలేని; అక్రియం=క్రియాశూన్యం అయిన; పరంబ్రహ్మం స్వయంఏవ=పరబ్రహ్మమే స్వయంసిద్ధంగా ఉంటుంది;

**వ్యాఖ్య:-** పరమాత్మ ఏకం. అద్వయం. అఖండం. సూక్ష్మాతి సూక్ష్మం. సర్వవ్యాపకం. ఉన్నది అదే. అది తప్ప మరొక సత్యవస్తువు లేదు. అయితే మన కంటికి ఆ సత్యవస్తువైన పరమాత్మ కనిపించటం లేదు. కాని అనేక (మిథ్యా) వస్తువులు కనిపిస్తున్నాయి. అంటే మన కంటి యొక్క దృష్టి అలాంటిది. అనేక (మిథ్యా) వస్తువులను, అసత్య వస్తువులను, పరిమితవస్తువులను, అనిత్యవస్తువులను దర్శించటానికి అలవాటు పడ్డ మన కళ్ళు సత్యవస్తువును, ఏక వస్తువును దర్శించలేక పోతున్నవి. కళ్ళే కాదు మన మనస్సు కూడా అంతే. సత్య వస్తువైన పరమాత్మను దర్శించలేదు. మరి మనకున్న ఈ పరికరాలతోనే సత్యవస్తు దర్శనానికి ప్రయత్నించాలి. ఆ ప్రయత్నంలో పరమాత్మకు ఒక రూపాన్ని కల్పించి చూస్తున్నాం. రాముడుగా, కృష్ణుడుగా, సాయిగా, ఏసుగా, అల్లాగా .... ఇలా ఏదో ఒక పేరుతో - ఏదో ఒక

రూపాన్ని భగవంతుడిగా దర్శిస్తున్నాం. నిజంగా నామరూపాలతో కూడిన ఇవన్నీ పరిమితాలే. అనిత్యములే. నశించిపోయేవే. ప్రాథమిక దశలో అలా నామరూపాలతో చూచినా క్రమంగా మన దృష్టిని నామ రూపాలకు అతీతంగా తీసుకెళ్ళాలి. ఆ నామరూపాలకు వెనుకనున్న తత్త్వాన్ని అవగాహన చేసుకోవాలి. అలా అవగాహన చేసుకొనే విధానాన్నే ఇక్కడ తెలియజేస్తున్నారు. ఇదే ఉపనిషత్తులు సూచించిన ఉపాయం.

బృహదారణ్యకోపనిషత్తులో ఋషి "అధాత ఆదేశ నేతి నేతి" అని ఉపదేశాన్ని ప్రారంభించాడు. అంటే "ఇక ఇప్పుడు ఆదేశం ఇస్తున్నాను. ఇది కాదు - ఇది కాదు" అని. అంటే ఇది కాదు . ఇది కాదు అని అనాత్మను నిరశించాలి.

ఈ ఉపాయాన్నే కేనోపనిషత్తు కూడా తెలియజేస్తున్నది. "తదేవ బ్రహ్మాత్వం విద్ధి నేదం యదిద ముపాసతే" - "అదే బ్రహ్మం. ఇక్కడ నీవు దేనిని ఉపాసిస్తున్నావో అదికాదు". అని -

అంటే ఇక్కడ మనం భగవంతునిగా - పరమాత్మునిగా దేనిని ఉపాసిస్తున్నామో - పూజిస్తున్నామో నామరూపాలతో కూడిన ఈ విగ్రహాలు, అవతారాలు బ్రహ్మము కాదు. అయితే వాటి ద్వారానే బ్రహ్మాన్ని చూడాలి, దర్శించాలి (అని తెలుసుకోవాలి).

నిజంగా మనం ఎంత అజ్ఞానులమో చూడండి!

పరమాత్మను ఎంతో దీక్షతో వెతకాలి - వెతకాలి అని తపనపడి పోతుంటాం. దాని కొరకు ఎన్నో పూజలు, వ్రతాలు, యాగాలు చేస్తాం. శాస్త్రాలను శ్రవణం చేస్తాం, జపధ్యానాలు ఆచరిస్తాం; ఎన్నో

సాధనలు చేస్తాం. కాని ఎదురుగా ఉన్న పరమాత్మని దర్శించం, చూడం.

చీమల బారును చూస్తాం. అవి ఒక క్రమపద్ధతిలో ఎంత చక్కగా వెళుతున్నాయో గమనిస్తామే గాని వాటి యొక్క కదలికకు కారణమైన చైతన్యాన్ని తలచుకోం.మనం చేతులతో ఎన్నో పనులు చేస్తుంటాం. అయితే ఆ పనులు జరిగిపోతున్నట్లుగా గ్రహించిన ఆత్మను తెలుసుకోం. గొప్పగొప్ప ఆలోచనలు చేస్తాం. అలా ఆలోచనలు చేసే బుద్ధిని గమనిస్తున్న ఆత్మను తెలుసుకోం. మన పెరటిలోని గులాబీ మొక్కను చూస్తాం; తెల్లవారే సరికి విచ్చుకున్న అందమైన గులాబీ పుష్పాన్ని చూస్తాం. ఎంతో ఆనందిస్తాం. కాని ఆ గులాబీ పుష్పాన్ని సృష్టించే శక్తిని ఆ మొక్కకు కలిగించిన ఆత్మచైతన్యాన్ని గమనించం. ముక్కు పుడకను చూస్తాం - ముక్కును చూస్తాం. కాని ఆ ముక్కుని సృష్టించిన శక్తిని చూడం. ఈ ప్రపంచంలోని అనేక వింతలను దర్శిస్తాం. కాని వాటిని దర్శించే కన్నుల వెనుక గల ఆత్మచైతన్యాన్ని గమనించం. ఆట బొమ్మలను ముందేసుకుని ఆడుకుంటూ ఉండే బిడ్డను చూస్తాం. కాని వాటిని ఇచ్చిందెవరో వాడు తెలుసుకోలేడు. మనమూ అంతే. అన్నింటిని చూస్తాం. కాని అసలు కారణాన్ని తెలుసుకోలేము. అంటే అంతటా విస్తరించుకొనియున్న ఆత్మచైతన్యాన్ని, మనం చూస్తూ కూడా చూడలేకపోతున్నాం - గ్రహించలేకపోతున్నాం. అందుకే "పశ్యన్నపిచన పశ్యతి మూఢః" అని శంకరులు భజగోవిందంలో చెప్పింది. చూస్తూ కూడా చూడలేని మూఢులం మనం.

అలా మూఢులం కాకుండా ఉండాలంటే ఏంచేయాలి? సరిగ్గా చూడటం నేర్చుకోవాలి. ఎలా? -

చీకటిలో పామును చూచి భయపడ్డావు. కొద్ది సేపటికి తెలిసింది. అది పాము కాదని, త్రాడని. అక్కడ త్రాడు ఉండటం వల్లనే భ్రమపడ్డావు. కనుక పామును చూస్తున్నప్పటికీ ఆధారమైన - అధిష్ఠాన వస్తువు త్రాడును గమనించగలగాలి. కల్పిత పామును నిరశించి చూడాలి.

అలాగే ఈ ప్రపంచం మొత్తాన్ని నిరశించి దీనికి ఆధారము - అధిష్ఠానము అయిన ఆత్మను దర్శించు. ఈ ప్రపంచంగాని - ఇందులోని వస్తువులు గాని నీ అజ్ఞానం వల్లనే కనిపిస్తున్నాయి. నీ మనస్సు కల్పించబట్టే చూస్తున్నావు. మనోకల్పనలు ఆగిపోయిన సుషుప్తిలో ఈ ప్రపంచమే లేదు గదా! కనుక మెలకువలో కూడా సుషుప్తి అనుభవాన్ని పొందటం ద్వారా (సమాధి ద్వారా) నిజమైన సత్యవస్తువును దర్శించగలవు.

నిజంగా ఈ కనిపించే భ్రమాత్మక జగత్తు గాని, వస్తువులు గాని ఆత్మలో ఆరోపించబడ్డవే. ఆత్మలో కల్పించబడ్డవే. ఆరోపించబడిన కల్పిత వస్తువు మీద నుండి దృష్టి మళ్ళిస్తే ఇక నీకు అక్కడ సత్యవస్తువు స్వయంగా ప్రకాశిస్తుంది. ఆత్మ స్వయంప్రకాశం. దానిని చూడటానికి మరొక వెలుగు అవసరం లేదు. దాని వెలుగే చాలు. సూర్యుణ్ణి చూడటానికో, చంద్రుణ్ణి చూడటానికో మనకు వేరే వెలుగు కావాలా! candle గాని, లాంతరు గాని, బ్యాటరీ లైటు గాని కావాలా? అక్కరలేదు గదా! అలాగే స్వయం ప్రకాశ ఆత్మను దర్శించటానికి మరేమీ అక్కరలేదు. అది స్వయంగా ప్రకాశిస్తుంది.

కాకపోతే దానియందు ఆరోపించబడిన భ్రమాత్మక వస్తువులను నేతి - నేతి అని నిరశించి చూడాలి. అలా చూస్తే పూర్ణమైన, అద్వయమైన, అకర్త అయిన చైతన్యం - ఆత్మ దర్శనమిస్తుంది.

ఇంకా తేలికగా ఆత్మను మన నిజస్వరూపంగా చూడాలంటే ఈ కల్పిత దేహేంద్రియ మనోబుద్ధులను నిరశించి చూస్తే చాలు. ఈ దేహం - ఇంద్రియాలు చేసే పనులను, మనస్సు పడే సుఖదుఃఖ అనుభవాలను, బుద్ధిలో కలిగే ఆలోచనలను నిరశిస్తే మిగిలేది మన నిజస్వరూపమే. అయితే అలా ఒక్కసారిగా నిరశించటం కుదరదు గనుక ఇంద్రియాలను - వాటి పనులను, మనస్సును - దాని అనుభవాలను, బుద్ధిని దానిలోని కోరికలను, ఆలోచనలను దూరంగా ఉండి సాక్షిగా - కేవలసాక్షిగా చూడాలి. అలా చూస్తున్న సాక్షినైన నేనే ఆత్మను అని నిరంతరం భావించాలి.

ఇలా భావిస్తూ - భావిస్తూ ఉంటే భావాతీతమైన సత్యం - (ఆత్మ) అనుభవంలోనికి వస్తుంది. కుండను చూస్తూ మట్టిని భావించాలి. ఆభరణాలను చూస్తూ బంగారాన్ని భావించాలి, మనుష్యులను - జంతువులను - పక్షులను చూస్తూ ఆత్మను భావించాలి. అప్పుడే పరమాత్మ దర్శనం.

- ఆత్మలో ఆరోపించబడ్డ ఈ ప్రపంచాన్ని నిరశించి బ్రహ్మానుభవం పొందాలంటే ఉపాయాన్ని ఈ శ్లోకంలో చెబుతున్నారు.

**శ్లో|| సమాహితాయాం సతి చిత్త వృత్తౌ**
**పరాత్మని బ్రహ్మణి నిర్వికల్పే |**

# మావద్ద లభించు గ్రంధములు

1. కర్మసిద్ధాంతం..........................................30/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..................100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ..............200/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' .........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు ............................ 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంధముల సెట్) 1200/-
10. ఈశావాస్యోపనిషత్తు ................................ 100/-
11. కేనోపనిషత్తు ..........................................100/-
12. కైవల్యోపనిషత్తు ...................................... 150/-
13. కఠోపనిషత్తు ........................................ 350/-
14. ముండకోపనిషత్తు .................................... 200/-
15. మాండూక్యోపనిషత్తు ................................ 200/-
16. ముక్తికోపనిషత్తు ...................................... 300/-
17. బ్రహ్మసూత్రములు – 1 .............................. 200/-
18. బ్రహ్మసూత్రములు – 2 .............................. 300/-
19. గీతమాలిక ..............................................150/-
20. శ్రీమద్భగవద్గీత (18 గ్రంధముల సెట్) .............. 2000/-

**మొత్తం 44 గ్రంధములు (postal charges) తో కలిపి – 6,950/-**

మావద్ద లభించే అన్ని పుస్తకముల వివరముల కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

http://www.srichalapathirao.com/catalog

**PAYTM OR GOOGLEPAY us using : 9538858115**

**OR us Using 9538858115**

**Pay us through Net Banking :**

**http://srichalapathirao.com/PDFs/Bank.pdf**

మీకు మరేదైనా సందేహం ఉంటే care@srichalapathirao.com కు ఈమెయిల్ పంపగలరు లేదా +91 80085 39770 OR +91 95388 58115 నంబర్ కు ఫోన్ చేయగలరు.

అన్ని పుస్తకములను లేదా కొన్ని పుస్తకములను లేదా గురుముఖతా ప్రవచనములను (వీడియో ప్రవచనముల కొరకు) శ్రవణం చేయుటకు DVD, External Hard Disk లేదా Audio CD, Pen Drive కొరకు ఈ క్రింది లింక్(URL) పై క్లిక్ చేయండి :

http://www.srichalapathirao.com/catalog